19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు : 8



### 2030 నాటికి 200 మి.చ.అ. కమర్షియల్ స్పేస్

## అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం

**◆సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ప్రారంభోత్సవం లో మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** హైదరాబాద్ లో 2030 నాటికి 200 మిలియన్‌చదరపు అడుగుల "గ్రేడ్ ఏ" కమర్షియల్ స్పేస్ ను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నానక్ రాంగూడలో యూఎస్ కు చెందిన సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ "గ్లోబల్ బిజినెస్ హబ్" గా మారిందని... అందుకు అనుగుణంగానే కమర్షియల్ స్పేస్ కు డిమాండ్ పెరిగిందన్నారు. ఢిల్లీ, చెన్నై లాంటి మెట్రో నగరాల్లో కమర్షియల్ స్పేస్ కు డిమాండ్ తగ్గుతుంటే మన దగ్గర గతేడాది దేశంలోనే అత్యధికంగా 56 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదయ్యిందన్నారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్ ను వివిధ సంస్థలు లీజుకు తీసుకున్నాయన్నారు. హైదరాబాద్ లో ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియంట్, సిగ్నా లాంటి అంతర్జాతీయ సంస్థలకు చెందిన 355 జీసీసీలుండగా...3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయన్నారు. ఏడాది వ్యవధిలో 70 కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయన్నారు. హైదరాబాద్ ను జీసీసీలకు హబ్ గా మార్చడమే కాకుండా... వాటిని ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ తదితర అంశాల్లో సేవలు అందించే గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు. కొందరు కావాలనే పని గట్టుకొని పెట్టుబడులు రాకుండా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయినా... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో ఎంతో మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని... వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. తమ జీసీసీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. ప్రస్తుతం వేయి మంది ఐటీ, డేటా నిపుణులకు ఇక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తాయని...రెండు,మూడేళ్లలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఎంటర్ప్రైజ్ టెక్నాలజీ,సెక్యూరిటీ మైకెల్, కాగ్నిజెంట్ ప్రెసిడెంట్-అమెరికా సూర్య గుమ్మాడి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి ఆత్మబంధువు భూభారతి

**◆నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ శుభపరిణామం**

**◆అంబేద్కర్ జయంతిన తెలంగాణలో నూతన అధ్యాయం ఆరంభమైంది**

**◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి రైతాంగానికి ఆత్మబంధువని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ శుభపరిణామమని, అంబేద్కర్ జయంతిన తెలంగాణలో నూతన అధ్యాయం ఆరంభమైందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యలు రూపు మాపే విధంగా,రైతాంగానికి యజమాన్య హక్కులు ఎలాంటి వివాదాలు తావు లేకుండా భూభారతిని అమలు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతుల హక్కులు హరించబడ్డాయని, ధరణి సమస్యలను పరిష్కరించడానికి అప్పీలు చేసుకోవడానికి మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, జిల్లా స్థాయిలో కలెక్టర్, రెవెన్యూ ట్రిబ్యూనల్ ల్లో అవకాశం ఉందన్నారు. ఆహార భద్రతలో భాగంగా నిరుపేదలకు దేశంలోనే ప్రథమంగా నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం శుభ పరిణామన్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగు చేసిందని, గ్రామాల్లో మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను పునరుద్దరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలో ప్రథమంగా అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు బాధ్యత తీసు కోవాలన్నారు.

2లో

## ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**◆దూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు**

**◆కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 15 :** కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా,ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు. అనారోగ్యం, వివాహం,కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలా మంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు. ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన

2లో

## ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

**◆ఎంపీ వంశీకృష్ణ ఎమ్మెల్యే గడ్డం వివేక్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి బ్రిడ్జి ప్రారంభించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది..క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం మురిసింది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్నీ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు

2లో

## భూ భారతి అవగాహన సదస్సు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో నుతనంగా ధరణి పోర్టల్ స్థానం లో వచ్చిన భూ భారతి పైన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గురువారం మధ్యానం 1.00 గంటకు ఇబ్రహింపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈఅవగాన కార్యక్రమంకు ప్రజా ప్రతినిదులు,మండల రైతులు, అధికారులు హాజరు కావలనీ తహసీల్దార్ కోరారు.

## నేడు జగిత్యాలకు ఎమ్మెల్సీ కవిత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారు. ఏప్రిల్ 27వ జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగనున్న జగిత్యాల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఆమె హజరై నాయకులు.కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశానికి జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ కోరారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించడం జరుగుతుందని ఐకెపి ఎపిఎం శైలజా శాంతి తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి మండల తహసిల్దార్ ఎం వాసంతి హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. రాజాపూర్-ఉదయం10.00 గుండారం-10.30 పేరపల్లి-11.00 కమాన్ పూర్ సాయంత్రం 4:00 గంటలకుసిద్దిపల్లి -4.15 ముల్కలపల్లి -4.30 మార్కెట్ సెంటర్ ప్రారంభం జరుగునని ఆమె పేర్కొన్నారు. కావున రైతులు తాలు తప్ప లేకుండా స్వచ్ఛమైన వరి ధాన్యాన్ని తీసుకురావాలని ఆమె కోరారు. అలాగే ప్రభుత్వ మద్దతు ధరను రైతులు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి




**మొదటి పేజీ తరువాయి...**తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని విద్యాధికారులను ఆదేశించారు.జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడు తూ పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు .ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డి నేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఆత్మబంధువు భూభారతి

**మొదటి పేజీ తరువాయి...**అన్ రిజర్వ్ క్యాస్ట్ కు రాజ్యాంగాన్ని సవరించి 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు చేసిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, మసర్తి రమేష్, గాజుల రాజేందర్, కొత్త మోహన్, బారి, భీరం రాజేష్, రఘువీర్ గౌడ్, గుగ్గిళ్ల హరీష్, పిప్పరి అనిత, రజినీకాంత్, చాంద్ పాషా, మధు, సందీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నేను పార్టీ మారుతానని ఎలా అనుకుంటున్నారు....?**

**మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి.**

తాను పార్టీ మారుతానని ఎలా అనుకుంటున్నారని, పలు అంశాలపై ప్రభుత్వం, పార్టీలో భిన్నాభిప్రాయం ఉండొచ్చని మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ లో వి. హనుమంతరావు తర్వాత తానే సీనియర్ నాయకుడినని, పార్టీ ఆలోచన విధానం మేరకు గతం లో రెండుసార్లు కేసీఆర్ పై పోటీ చేశానని, పదేళ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వంపై తాను పోరాటం చేశానని, పార్టీలో తన సీనియార్టీకి తగ్గ గౌరవం లభించక పోవడంతో అసంతృప్తిగా ఉన్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి, సిఎల్పి లీడర్ గా భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేశారని, శాసనమండలి నాయకుడిగా తాను ఎవరికి తగ్గకుండా పోరాటం చేశానన్నారు. 2014లో ఉత్తర తెలంగాణలోని మూడు ఉమ్మడి జిల్లాల్లో ఏకైక ఎమ్మెల్యేగా, 2019లో శాసనమండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేశానన్నారు. తాను పార్టీ మారుతానని ఏలా అనుకుంటున్నారన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

**మొదటి పేజీ తరువాయి...** అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో రెండువందకోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), ఏప్రిల్ 15 :** ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మే 1వ తేదీ నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు , సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి అర్హులైన అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను, అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కరీంనగర్ నందు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గులాబీ జాతరకు అపూర్వ ప్రజా స్పందన





**-భారీగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు**

**-ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం**


**-మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

చురకలు ప్రతినిధి కరీంనగర్

**ఏప్రిల్ 15 :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఈనెల 27 న నిర్వహించనున్న గులాబీ పార్టీ పాతికేళ్ళ భారీ బహిరంగ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.గులాబీ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, గులాబీ కార్యకర్తలు తరలిరానున్నట్లు వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు. భారీ బహిరంగ సభ దిగ్విజయం కావడం ఖాయం అను అన్నారు.తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి... తెచ్చి చూపించి తొమ్మిదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామీగా నిలిపిన ఘనత తమ అధినేత కెసిఆర్ కి దక్కుతుందని వినోద్ కుమార్ వివరించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని వినోద్ కుమార్ విమర్శించారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలు అయిందని ఆయన అన్నారు.ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటములు సహజం అని, ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వస్తామని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# వాడ వాడల రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**-కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అన్ని వర్గాలకు సముచిత స్థానం**
**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (15) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేప్పటిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో మంగళవారం కోనసాగింది. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయ కులు జువ్వాడి కృష్ణా రావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.గ్రామంలోని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చత్రపతి శివాజీ మహారాజ్, జాతిపిత మహాత్మా గాంధీ, తెలంగాణ వీర వనిత ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్య క్రమం పై ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలోని అన్ని వార్డుల లో పాదయాత్ర చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మన గాడ కోసం విద్వేషాలు రెచ్చగొడు తున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాం గంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాం గాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, ఇబ్రహీంపట్నం మండలపార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి ,మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, నాయ కులు పెంట లింబద్రి, దేశేట్టి రాజరెడ్డి, కాశిరెడ్డి బస్కార్ రెడ్డి,సెవదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్,తరి రామనుజం,బుర్రి ముత్యం ,పుప్పాల నాగేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిరి అశోక్ కుమార్, కరిపే గంగసాగర్, భింకర్ అఖిల్ శ్రీకాంత ప్రదీప్ అనిల్ అరవింద్ తిరుమణి రాజశేఖర్ తిరుమణి నరేష్ , హర్షద్ తిరుపతి రెడ్డి,నల్ల రమేశ్,ఎఎంసి డైరెక్టర్లు రావుల గణేశ్ ,వేల్పుల సుగుణకర్ రావు, శంకర్ రెడ్డి,దమెర శ్రీను,మీబండి రాజేశ్, నల్ల రామరాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.









# కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (15) :** కోనుగోలు కేంద్రలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకులతో కలిసి పారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన సుచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం చైర్మన్ బద్దం గోఫి,నాయకులు నేమురి సత్యనారాయణ,ఎలాల దశరథ్ రెడ్డి,నోముల లక్ష్మరెడ్డి,ఊటురి ప్రథిఫ్,జాజల జగన్ రావు,పుప్పాల నర్సయ్య, గుంటి దేవయ్య, రెబ్బటి రాజేంధర్ ,విండో సిఇఓ మంత్రి సతిష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 15 :** ప్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్..ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలో మరియు కోరుట్ల మండలంలోని చిన్నమెట్ పల్లి,మోహనరావు పేట గ్రామాల్లో ఈ రోజు ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## జ్ఞానోదయలో విద్యార్థుల వీడ్కోలు వేడుకలు




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 15 :** జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఈరోజు మనోహర్ గార్డెన్ లో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫైనల్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్పీబాకిరన్, డాక్టర్ జాకబ్ కిరణ్, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని చదువు చెప్పిన అధ్యాపకులు మీ ఎదుగుదల చూసి గర్వపడాలని ఆ విధంగా మీరు పై చదువులు చదివి ఉన్నత స్థాయి లో ఉండాలని ఇంతకుముందు జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల చేరారు. అలాగే మీరు కూడా ఉన్నత స్థానంలో ఉండి కళాశాల పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ కెవి సంతోష్ ,వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## భూభారతి ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించిన జువ్వాడి



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఏప్రిల్ 15 :** గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్ తొలగించి భూభారతి పోర్టల్ ను తీసుకువచ్చిందని దీనివల్ల రైతులభూ సమస్యలు పరిష్కరించబడతాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన భూభారతి పోర్టల్ ఆవిష్కరించిన సందర్భంగా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆసి రెడ్డి రాజేశం, జనార్దన్, రంజిత్, గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధే ధ్యేయంగా..ఆలయ పునర్నిర్మాణం...

**-వెల్గటూర్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్**
**-సుమారు రూ.15 లక్షలకు పైగా ఆలయ పునర్నిర్మాణం కోసం ఖర్చు**
**-ఆలయ పునర్నిర్మాణంలో తనదైన ముద్ర వేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ గౌడ్**





**చురకలు విలేకరి, వెల్గటూర్, ఏప్రిల్ 15 :** వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ రామ భక్త ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం కోసం తనవంతుగా ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ పాటు పడుతున్నాడు. గతంలో ఆలయ కమిటీ చైర్మన్ లు గా చేసిన వారు కొంత వరకు ఆలయాన్ని అభివృద్ధి చేయగా 2 సంవత్సరాల క్రితం ఏకగ్రీవంగా ఎన్నికైన మెరుగు నరేష్ గౌడ్ సుమారు రూ.15 లక్షల వరకు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ పాలకవర్గం తో సమన్వయంగా కలసి చందాలు పోగు చేసి శ్రీరామ భక్తా ఆంజనేయ స్వామి ఆలయ రూపురేఖలు మార్చి గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. అలాగె ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఆలయ ముందు,వెనకాల సుమారు రూ.50 లక్షల తో రెండు షెడ్ల నిర్మాణానికి సంబంధించిన వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తప్పకుండా ఆలయం వద్ద షెడ్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ గౌడ్ తెలిపారు.ఇంకా ఆలయ అభివృద్ధి కి పార్టీలకు అతీతంగా అందరి సహాయ సహకారాలు తీసుకొని అభివృద్ధి పరుస్తానని నరేష్ తెలిపారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 15 :** ధర్మపురి పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్ నేతృత్వంలో అగ్ని ప్రమాద నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలు నీటి విన్యాసాలు చేస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మెన్ రాకేష్ రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్,ప్రవీణ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బోర్ పనుల ప్రారంభం



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 15 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ మంజూరు చేసిన నిధులతో మల్యాల మండలం బల్వంతాపూర్, గొల్లపల్లి జడ్పీహెచ్ఎస్ ల్లో నీటి ఇబ్బందులు కల్గకుండా బోర్ ఏర్పాటుకు మంగళవారం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బింగి వేణు, మాజీ ఎంపీటీసీ సంగని రవి లు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. నిధుల మంజూరుకు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, కృషి చేసిన మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశంలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత, మండల విద్యాధికారి జయసింహరావు, ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్, హరీష్, చంద్రశేఖర్, మల్లేశం, రాజశేఖర్, రమేష్, సురేష్, మల్లేశం, నాగరాజ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 15 :** మెట్పల్లి పట్టణం గాజులపేటకు చెందిన జక్కం భూమేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీం పట్నం కెనాల్ నుండి ఇసుక లోడ్తో వెళ్తున్న ట్రాక్టర్ ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో బోల్తా పడడంతో భూమేష్ అక్కడికక్కడే మృతి చెందగా, సాయిలు అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని భార్య జక్కం మాధురి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంగన్వాడిలో పోషణ పక్వాడా కార్యక్రమం



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 15 :** మల్యాల మండలంలోని బల్వంతాపూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషనపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో వీరలక్ష్మి స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం, పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. తాజా కూరగాయాలు, పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పవిత్ర, అంగన్వాడి టీచర్లు స్వప్న, నిర్మల, జల, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, మెట్పల్లి రూరల్, ఏప్రిల్ 15 :** మెట్ పల్లి మండల ఆత్మకూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ మంగళవారం అనారోగ్యంతో మరణించగా నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుం బాన్ని పరామర్శించి దహన సంస్కారనల నిమిత్తం రూ 5000 ఆర్థిక సాయం అందజేశారు. వారిని పలువురు గ్రామస్తులు అభినందించారు. కాటీపల్లి ప్రతీప్ రెడ్డీ,తిపిరెడ్డి జీవన్ రెడ్డి,కుంట బాలరాజ్,మగ్గిడి భూమరెడ్డి,చిలివెరి దిలీప్,నేరేళ్ళ శ్రీధర్,కాటీపల్లి నరేష్,మాసం చిన్నరాజం,ఏలేటి లింగారెడ్డి తదితరులున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 15 :** వరికోతలు ప్రారంభమై ఇరవై రోజులు గడిచాయని రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోశారని, ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం,అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుండి 2000 లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పాక్షికంగా దెబ్బ తిన్నాయని మల్లి అకాల వర్షాలు సంభవిస్తే ఆరబోసిన ధాన్యం కూడా తడిసె ప్రమాదముందని దానివల్ల రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉందని ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఏప్రిల్ 15 :** పౌష్టికాహారంతోనే పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశిపాక మణెమ్మ అన్నారు. పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని మ్యాదరి వాడ అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కాశిపాక మణెమ్మ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం అందించాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సూచించారు. గర్భవతుల సంరక్షణ గురించి పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఏ. భారతి, అంగన్ వాడి టీచర్ ఎస్. లక్ష్మీప్రసన్న, ఏఎన్ఎం శిరీష, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతిపాదించిన 240 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 119 ఐకెపి, 21 పాక్స్, 7 మెప్మా, 1 డి .సి.ఎం.ఎస్. మొత్తం 148 కేంద్రాలను ఓపెన్ చేశామని, మరో రెండు రోజుల వ్యవధిలో మిగిలిన 92 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకుని వచ్చే ధాన్యం తేమ శాతం , ఇతర ప్రమాణాలను చెక్ చేసి ఎఫ్.ఏ.క్యు ఉన్న ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసీ ఓ.పి.ఎం.ఎస్.లో ఎంట్రీ చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్రక్ షీట్స్ ప్రకారం సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న ఖాళీ గోదాము లను సమీపంలో గల కోనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం సమీపంలో గల గోదాములను ధాన్యం భద్ర పరిచేందుకు హైర్ పద్ధతిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలి

**-కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి**
**-మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** కార్మిక వ్యతిరేకంగా ఉన్నా 4 లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు పెద్దపల్లి జిల్లాలోని అన్ని కార్మిక సంఘాల జిల్లా సదస్సు మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముఖ్యం రావు గ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, ఐ ఎన్ టి యు సీ బూమల్ల చందర్, ఐ ఎఫ్ టీ యు నాయకులు కె. విశ్వనాథ్, సిహెచ్ శంకర్, టి యు సీ ఐ నాయకులు వైకుంఠం పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 ఏళ్లు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తోందని కేంద్రంపై దుమ్మెత్తిపోశారు. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమానికి మాత్రం కోతలు పెట్టిందని విమర్శించారు. సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని దుయ్యబట్టారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం విచక్షణారహితంగా అమలు చేస్తున్నదని ఆగ్రహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సేపెల్లి రవీందర్, ఏ ఐ టి యు సీ నాయకులు పూసాల రమేష్, ఐ ఎన్ టి యు సీ నాయకులు జె. సమ్మిరెడ్డి, ఐఎఫ్టియు భీమయ్య, అశోక్, నరేష్, టియుసిఐ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరము

**-శిబిరానికి అనూహ్య స్పందన**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండల లయన్స్, క్లబ్బు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లయన్స్ భవనంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరము మంగళవారం నిర్వహించారు.ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరమునకు 126 మంది హాజరు కాగా వారిలో నుండి 31 మందిని క్యాటరాక్టు( మోతేబిందు) ఆపరేషన్ చేయడానికి రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. పేషెంట్లు అందరికీ ఉచితంగా భోజన వసతి, రవాణా సౌకర్యములు మందుల ఖర్చులు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్ అందజేశారు. రేకుర్తి కంటి ఆసుపత్రిలో పేషెంట్లు అందరికీ బుధవారం ఉచితంగా మోతే బిందు ఆపరేషన్ చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్, సెక్రటరీ నాయిని భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ రావుల లింగారెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, సద్ది లక్ష్మారెడ్డి, ముత్యాల శ్రీనివాసరెడ్డి, ముత్యాల కిష్టారెడ్డి, కొలనూరి శంకర్, వంగాల రవీందర్, కొండాపురం బాల్రెడ్డి,గొర్రె మల్లేష్, పార్టీ దేవయ్య, రావుల ముత్యంరెడ్డి, రావుల మల్లారెడ్డి, పల్లి సాంబశివరావు, మద్దిలేని లక్ష్మణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 15 :** ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఎం వాసంతి. అన్నారు.కమాన్ పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని తహసిల్దార్ ఎం వాసంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి ,సీనియర్ అసిస్టెంట్ సతీష్, సిబ్బంది శ్రీనివాస్ ,ప్రదీప్, గౌ స్ కుల రజిత, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** ముత్తారం మండలంలోని కోడేరు గ్రామానికి చెందిన మొహమ్మద్ చాంద్ భాషా కు రెండు లక్షల ఎల్ఓసిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన మొహమ్మద్ చాంద్ పాషా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ లో చికిత్స పొందుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. బాధిత కుటుంబానికి హైదరాబాద్లోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసిని అందజేశారు. ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు చాంద్ పాషా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది రానివ్వం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండలాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రభుత్వమే అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు రేపటినుండి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లను తూకం వేసి గోదాములకు తరలించడం జరుగుతుందన్నారు రైస్ మిల్లర్లు వడ్లను తీసుకోవడానికి షరతులకు అంగీకరించకపోవడంతో ముందుకు రావడం లేదన్నారు అందుకే ప్రభుత్వమే కొనుగోలు చేసి గోదాం సెంటర్ లకు తరలించడం జరుగుతుందన్నారు బుధవారం నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లను తూకం వేయడం ప్రారంభం అవుతాయని అన్నారు ఎక్కడ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు రైతులు కూడా కొత్తగా ఏర్పడిన ఐకెపి మహిళా సంఘాలకు సహకరించాలని పిలుపునిచ్చారు సహకార సంఘాల సొసైటీ పరిధిలో కొత్తగా ఏర్పాటు కాబడిన ఐకేపీ మహిళా సంఘాలు రైతులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు మార్కెట్ కమిటీ పాలకవర్గాలతో పాటు స్థానిక నాయకత్వం అంతా కూడా వడ్ల కొనుగోలు లో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చిన ముందుండి పని చేయాలని పార్టీ వర్గాలను కోరారు ఇది రైతు ప్రభుత్వం అని ఇటువంటి ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాదేనని అన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-పైలట్ గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని, మన జిల్లాలో రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 7000 ఇండ్లు మొదటి విడతలో నిర్మిస్తున్నామని కలెక్టర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై పలు సూచనలు చేశారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతి పదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు ఏప్రిల్ 17 లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 21లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు.ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 2,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే 5 తరువాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీలో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు నాలుగు దశలలో సహాయం అందుతుందని, బేస్మెంట్ పూర్తయితే 1లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ పూర్తయితే 1లక్ష , స్లాబ్ నిర్మాణం జరిగినప్పుడు 2 లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తయిన తర్వాత 1 లక్ష చొప్పున మొత్తం 5 లక్షల రూపాయల ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.మన జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో 1023 ఇండ్లు మంజూరు చేశామని, వీటిలో 282 ఇండ్లు మాత్రమే ఇప్పటివరకు మార్క్ చేయడం జరిగిందని, పెండింగ్ లబ్దిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా చూడాలని, ముందస్తుగా నిధులు ఇబ్బందులు ఉన్నవారికి స్వశక్తి మహిళా సంఘాల ద్వారా రుణం అందించి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, పిడి. హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి , జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేయడం సంతోషకరమైన విషయం

**-కోట రవీందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** నిజమైన పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం సంతోషకరమైన విషయమని ఐ ఎన్ టి యు సి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఐన్టియుసి ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న మూడు నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న కార్యక్రమాలు పత్రికల, సామాజిక మాధ్యమాల చూసి పేదవారి సహాయం చేయాలనే సంకల్పంతో ఈరోజు కోట రవీందర్ రెడ్డి అభినందనీయమని తెలిపారు. అంతరం కోట రవీందర్రెడ్డి మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సింగరేణి యువబలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో నిజమైన పేదలను గురించి సహాయం చేయడం మమ్ములను చలిచివేసింది అందులో భాగంగా ఈరోజు నేను నా పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా సహాయం చేస్తానని గంట వెంకటరమణ రెడ్డి కి తెలపడం జరిగింది.ఇతరులు కూడా మీ శుభకార్యాలలో పెద వారికి సహాయం చేసే విధంగా ఆలోచించాలి అని తెలిపారు. కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు బెల్లం శ్రీనివాస్,బత్తుల రమేష్, పన్నూరు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వేముల తిరుపతి, అనవేన శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్ ,కోట నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చిత్ర కళాకారులను ఆదుకోవాలి

**-ఘనంగా ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** చిత్ర కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిప్పకుర్తి సత్యనారాయణ కోరారు. ప్రపంచ చిత్రకళా దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిత్రకళాకారుల సమస్యలను కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్యలను పరిష్కరించాలని సత్యనారాయణ కోరారు. అలాగే ఫ్లెక్సీల వల్ల తమకు పని జరగగా తమ కుటుంబాలు బజార్న పడుతున్నాయని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుచున్నామని పేర్కొన్నారు. ప్రతి చిత్ర కళాకారునికి ప్రతినెల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మల్లెబోయిన మోహన్, ఆరెపల్లి దేవరాజ్, కొత్తూరి మోహన్, మాతంగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో గల జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రేడియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, భారతి విద్యా నిలయం మరియు శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఫాంప్లెట్లు పంచి, అగ్ని ప్రమాద, నివారణ నియంత్రణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల ఎస్ఎఫ్ఓ ఎన్.నరేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,ఏప్రిల్ 15 :** ఇరవై రెండవ డివిజన్ సుభాష్ నగర్ లో సుడా నిధులు 20 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ఆరేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ ధ్వంసమైపోవడం వల్ల మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుందని వర్షాలు పడ్డప్పుడు పైనుండి వచ్చే వరద నీరు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్,స్థానిక నాయకులు దండి రవీందర్,ముల్కల కవిత తదితరులు మాదృష్టికి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తప్పకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరగా సుడా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,ఈఈ రొడ్డ యాదగిరి,ఏసిపి వేణు గోపాల్,టిపిఎస్ సంధ్య,కాంట్రాక్టర్ పంజాల వెంకన్న,పులి సుమన్,గౌస్ ఖాన్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీలో నియామకాలు


**-ఔత్సాహిక అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ద్వారా తమ దరఖాస్తు చేసుకోవాలి**

**-జిల్లా ఉపాధికల్పన అధికారి నీల రాఘవేందర్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఇండియన్ ఆర్మీలో నియామకం కోసం ఔత్సాహిక అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ద్వారా తమ దరఖాస్తు చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధికల్పన అధికారి నీల రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్స్మెన్ కు 10వ తరగతి పాస్ అగ్నివీర్ ట్రేడ్స్మెన్ (8వ తరగతి పాస్) ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏవైనా రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.అదేవిదంగా ఐటిఐ, డిప్లమో, ఎన్ సిసి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషలలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని.. అభ్యర్థులు www.joinindianarmy. nic. ద్వారా ఏప్రిల్ 25 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చునని అప్డేట్స్ కొరకు వెబ్సైట్ మరియు అభ్యర్థులు వారి వారి ఈమెయిల్ ఐడి ని పరిశీలించుకోవాలని పేర్కొన్నారు.మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని, సలహాలు సూచనలకై సికింద్రాబాద్ లోని రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నెంబరు 040-27740205లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# క్రికెట్‌లో విజేతగా నిలిచిన యువత

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్ 15 :** బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామ యువకులు, జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో ప్రథమ స్థానంలో నిలిచి కప్పును కైవసం చేసుకున్నారు. బోయిన్ పల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ చైర్మన్ వేసి రెడ్డి దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు గత నెల మార్చి 16 నుండి ఏప్రిల్ 14 వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి .ఈ పోటీలలో ఫైనల్ మ్యాచ్ కి మల్లాపూర్ ఆదిత్య జట్టుపై విలాసాగర్ జట్టు సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో తలపడి అద్భుతమైన ఆట తీరును, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని విలాసాగర్ యువత క్రికెట్ మైదానంలో ప్రదర్శించి 30 పరుగుల తేడాతో విజయకేతనం ఎగురవేసి ప్రథమ జట్టుగా నిలిచి కప్పును కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో దాదాపు 16 జట్లు పాల్గొన్నాయి. విలాసాగర్ యువకులు ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచేందుకు హై స్కూల్ పీడీ ప్రభాకర్ ఆటను తిలకిస్తూ ఎప్పటికీ అప్పుడు యువ జట్టును ప్రోత్సహిస్తూ ఉత్సాహపరిచారు . ఈ పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా యువజన సంఘాల నాయకులు కరీంనగర్ కార్పొరేషన్ 16 డివిజన్ మాజీ కార్పొరేటర్, మల్లాపూర్ వాస్తవ్యులు బోనాల శ్రీకాంత్ బహుమతులను అందజేశారు.మంగళవారం అట్టి కప్పును విలా సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పూర్వ విద్యార్థులు ఈ పోటీలలో రాణించి నందుకు గుర్తింపుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బొలగం శ్రీనివాస్ కు, ఉపాధ్యాయ బృందానికి కప్పును అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఇల్లందుల లచ్చయ్య గ్రామ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ తోపాటు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వెంకట హనుమాన్, సురేందర్ రెడ్డి, మోహన కృష్ణ, జ్యోష్ణ రాణి,మధుసూదన్, ప్రకాష్ ,పిడి ప్రభాకర్ , స్వర్ణలత శమంతకమణి, తదితరులు పూర్వ విద్యార్థులను అభినందించి ప్రశంసించారు. ఇలాంటి కప్పులు మరెన్నో విలాసాగర్ విద్యార్థులు యువత తీసుకురావాలని, అన్ని క్రీడల్లో రాణించి నప్పుడే యువతకు గుర్తింపు లభిస్తుందని, క్రీడలు శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడతాయని, మట్టిలో మాణిక్యాలుగా గ్రామీణ క్రీడాకారులు మిగిలిపోకుండా వివిధ క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని హెచ్ఎం బొలగం శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయ బృందం ,గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు. సోమవారం ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న విలాసాగర్ యువత గ్రామ పొలిమేర



నుండి పెద్ద ఎత్తున హుహ..హుహ. విలా సాగర్ హవా..హవా అంటూ కేరింతలతో ఉత్సాహ భరితంగా ఉల్లాసంగా నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామస్తుల ఆశిస్సులు పొందారు. ఈ పోటీలలో విజేతగా నిలిచిన వారిలో పూర్వ విద్యార్థులు క్రీడాకారులు కెప్టెన్ పవన్ ,సాయి, ఆర్ వెంకటేష్, వైస్ కెప్టెన్ కనకయ్య, వెంకటేష్, అరవింద్, రాజు, బాషా, సిద్దు, రాకేష్ ,అంజి ,వినయ్, స్వదేశ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సిపిఎం డప్పు చప్పుడు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 15 :** వడ్ల కొనుగోలును కేంద్రాలు ప్రారంభించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డప్పు చాటింపు ద్వారా ప్రభుత్వాన్ని మేల్కొల్పి కొనుగోలు ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక తిమ్మాపూర్ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర జరిగిన చాటింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం నుండి జిల్లాలో వరి కోతలు ప్రారంభమైన గాని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కనీసం 20 కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని అన్నారు.ఒకపక్క వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షాల ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రైతులకు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మరోపక్క



ప్రైవేట్ దళారులు కనీస మద్దతు ధర కంటే తక్కువతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు దీనితో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారన్నారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం మూలంగా, పండించిన పంటను కాపాడుకునే అవకాశం లేక విధి లేని పరిస్థితిలో రైతాంగం నష్టానికైనా ప్రైవేట్ దళారులను ఆశ్రయించాల్సిన వస్తుందని అన్నారు ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో ప్రకారం కనీస మద్దతు ధర 2360 రూపాయలు కల్పించాలని అదేవిధంగా రైతులకు సరిపడా గన్ని సంచులు సుతిల్ దారాలు తార్పిండ్లు కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం టెంటు నీడ సౌకర్యం బాత్రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. గతంలో రైస్ మిల్లర్లు ఒక బస్తా మీద ఐదు కిలోల చొప్పున రైతులను నిలువు దోపిడీ చేశారని గుర్తు చేశారు ఇప్పుడు జిల్లా అధికారులు రైతులకు ఎటువంటి కటింగులు లేకుండా సంచి బరువుతో తీసేసి 40 కిలోల అర్పి ఏర్పాటు చేయాలని ఎక్కువ తూకాలు వేయకుండా కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైస్ మిల్లలతో కుమ్మక్కై నేచర్ రావట్లేదు అని చెప్పి ఒక్క క్వింటాలకు 8 నుంచి 10 కిలోల దోపిడీ గతంలో జరిగిందని దాన్ని ఈసారైనా నిలువరించాలని అన్నారు.ఇప్పటికైనా అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రైవేట్ దళారుల బారి నుండి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరిని ఐక్యం చేసి ఎక్కడికి అక్కడ దఫాల వారీగా గ్రామస్థాయిలోనే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్ మండల నాయకులు మాతంగి వెంకటస్వామి వేనంక కుమార్, ఆడిచర్ల ,వెంకటేష్ బోళ్ల మొగిలి ,గడ్డి రాజయ్య, మాతంగి చంద్రశేఖర్, బొర్రా నర్సయ్య ,నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఆదర్శం ఈ నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఎల్లారెడ్డిపేట మండలం పదిరా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి మేనఅల్లుని వివాహ మహోత్సవంలో భాగంగా సోమవారం రాత్రిఅల్మాస్పూర్ గ్రామంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి , ఆర్.ఎం.పి పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాతూరి ప్రవీణ్ రెడ్డి సీనియర్ జర్నలిస్టులు నిమ్మ బాల్చందర్ రెడ్డి బురుక బాబ్జిల సాక్షిగా అందరూ కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ ఫోటో వాట్సప్ ఫేస్బుక్ లలో వైరల్ అవుతుంది దానిని పలువురు ఎంతో ఆసక్తిగా చూస్తూ చర్చించుకోంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటే గాఢంగా ప్రేమించే వీరాభిమానులు ఈ ఫోటోను చూసైనా మీ నాయకుల కలుపుగోలుతనాన్ని చూసి ఇకనైనా అంగీలు చింపుకోవడం మనేషి బుద్ధి తెచ్చుకొని ఎన్నికల సమయంలోనే వారి వారి నాయకుల గెలుపు కోసం కృషి చేయండి తప్పా పోట్లాడుకోకండి ఇలా కలిసి ఉండాలని పలువురు అంటున్నారు.

## పరిపాటి రవీందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 15 :** ఇటీవల అమెరికాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె హర్షిత అకాల మరణ వార్త హృదయాన్ని కలచివేసిందనీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో తన నివాసంలో పరిపాటి రవీందర్ రెడ్డి కలిసి పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలనీ ఓదార్చారు. మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.పరిపాటి రవీందర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ హర్షిత ఆత్మకు శాంతి కలగాలనికోరుకుంటున్నాను. వీరి వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా విద్యాధికారికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాకనం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయడం పట్ల హర్షం వ్య క్తం చేస్తూ మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కె.రామును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, జిల్లా కమిటి సభ్యులు రాజయ్య, చంద్రశేఖర్, రాజిరెడ్డి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలి




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సెఫ్టీ అండ్ సెక్యూరిటీ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ఏలా జరుగుతాయి.ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ఎందుకు ధరించాలి, కారు ప్రయాణంలో సీటు బెల్టు అవశ్యకత, మద్యం సేవించి వాహనాలు నడపడంతో జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వాడకం వలన జరిగే లాభనష్టాలు, అపరిచితులు ఓటిపి అడిగితే చెప్పవద్దని, ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులు నరేష్, స్వర్ణలత, ఉజ్వల, మహేష్, రాజేందర్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ కళ్ళు.. ఇద్దరు అంధులకు వెలుగులు...

**- దుఃఖంలో కూడా కొడుకులు, కూతురు తల్లి నేత్రాలు దానం**
**- ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు నేత్రాలు తరలింపు**
**- కుటుంబాన్ని అభినందించిన సదాశయ ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** అమ్మ మరణించినా... ఆమె కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. అమ్మ కళ్ళను మట్టికో నిప్పుకో అర్పించకుండా... దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతురాలి భర్త, కొడుకులు, కూతురు నేత్రదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖనికి చెందిన సంద చంద్రకళ(60) అనే గృహిణి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా, ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన సంద గోపతి అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి భార్య చంద్రకళ, సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియషన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త గోపతి. కొడుకులు, కోడళ్లు సాగర్-జ్యోతి, కుమార్-సౌజన్య, కూతురు, అల్లుడు స్వప్న-మధు స్పందించి ముందుకు వచ్చారు. మృతురాలి నేత్రాలను టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాద్లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు. తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకులు, కూతురును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంత రాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తో సుధీర్ గౌడ్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# కెసిఆర్, గులాబీ జెండా లేకుంటే తెలంగాణ వచ్చేదా?

**-తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసింది కేసీఆర్**
**-ఉద్యమ స్ఫూర్తితో ఎల్కతుర్తి రజతోత్సవ బహిరంగ సభ**
**-ఎల్కతుర్తి సభాస్థలిని పరిశీలించిన వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 15 :** తెలంగాణ మలి విడత ఉద్యమాన్ని నాడు 2001లో కెసిఆర్ ప్రారంభించి ఉండకపోతే గులాబీ జెండా ఉద్యమించి ఉండకపోతే రాష్ట్రం సాకారం అయ్యేదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల కేంద్రంలో ఏప్రిల్ 27న జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లను వినోద్ కుమార్.. ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు తెలంగాణ ఏర్పడకపోతే బిక్కుబిక్కుమంటూ సమైక్యాంధ్ర పాలనలోనే తెలంగాణ భాగమై ఉండేదని ఆయన అన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి.. పదవులను తృణ ప్రాయంగా వదిలిపెట్టి.. నాడు గులాబీ జెండాను కేసీఆర్ భుజానికి ఎత్తుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్యం చేసే ఉద్యమం వైపు కదిలించారని అన్నారు. నాడు రాష్ట్రంలో తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీలు వ్యతిరేకిస్తున్నా.. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి మెప్పించి తెలంగాణ తీసుకువచ్చారని గుర్తు చేశారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో వినూత్న పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో అమలు చేశారని తెలిపారు. మిషన్ కాకతీయ మిషన్ భగీరథ 24 గంటల విద్యుత్తు గోదావరి జలాలు, కొత్త జిల్లాల ఏర్పాటు, కెసిఆర్ కిట్లు, గురుకుల పాఠశాలను వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రికార్డు సృష్టించారని వివరించారు. పదేళ్లపాటు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా కెసిఆర్ నిలిపారని అన్నారు. ఎన్నో పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ఐటీ రంగంలో హైదరాబాదును నెంబర్ వన్ గా చేశారని, అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ప్రజలు గర్వపడే విధంగా సెక్రటేరియట్ను నిర్మించారని ప్రశంసించారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే తెలంగాణను మళ్లీ పదేళ్లు వెనక్కి తీసుకు వెళ్లిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వెనుక పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఉత్కహామీ కూడా అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి ఒకటయ్యాయని ఆరోపించారు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ వైపు చూస్తున్నారని, కెసిఆర్ విలువ ఇప్పుడు తెలిసిందని అన్నారు. ఇప్పటికైనా ఎప్పటికైనా తెలంగాణ హక్కుల కోసం మాట్లాడే పోరాడే పార్టీ బి ఆర్ ఎస్ అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారిందని.. ప్రస్తుతం 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం తమ పార్టీ పోరాడుతుందని, ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తుందని అన్నారు. ఎలుకతుర్తి లో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కెసిఆర్ ఇచ్చే సందేశం అందరికీ వినిపించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అన్ని ప్రాంతాల నుండి చీమలదండుల జనం కదిలేందుకు సన్నద్ధమయ్యారని అన్నారు. సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరిపించాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భరత సింహారెడ్డి ,స్థానిక నాయకులు పిట్టల మహేందర్, తంగెడ మహేందర్, తంగేడ నగేష్, రాజు, మేరీ, మండల సురేందర్, ఎల్తూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో

# ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 15 :** వీణవంక మండలం బేతిగల్ గ్రామం లో శ్రీ భూలక్ష్మి,మహాలక్ష్మి, (నాభిశిల)బొడ్రాయి,పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పోచమ్మతల్లి టెంపుల్ ఆవరణలో శ్రీ భూ లక్ష్మీ మహాలక్ష్మీ బొడ్రాయి సహిత పోచమ్మ తల్లి మండల పూజ అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అర్చ కులు నర్సింహా చార్యుల ఆధ్వర్యంలో వేదమాంత్రోచరణల నడుమ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతల కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ రజతోత్సవ

# సభను విజయవంతం చేయండి




**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(కాటారం) ఏప్రిల్ 15 :** వరంగల్ నగరంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పిలుపునిచ్చారు. పుట్ట మధు, మంగళ వారం మంథని నియోజకవర్గం లోని కాటారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో మలహర్, కాటారం, మహా ముత్తారం, మహదేవ్పూర్, పలిమేల, మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చలో వరంగల్ బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులు అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తుందని అయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పరంగా విఫలమైందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణం లో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిం చాలనే లక్ష్యంతో అనేక మార్పులు తీసుకు వచ్చిందని, రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకా లు ప్రవేశ పెట్టిందన్నారు.

# బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమము

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 15 :** బదిలీపై వెళ్తున్న అధికారికి మంగళవారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా సర్వే అధికారిగా విధులు నిర్వహించి మందమర్రి ఏరియాకు బదిలీపై వెళుతున్న బుక్య దేశాయి ని జిఎం కార్యాలయం నందు అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు మరియు ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సాదారణమైన విషయమని, ఆర్జీ-2 ఏరియాలో వీరు ఎంతో సమర్ధవంతంగా పని చేశారని బదిలీపై వెళ్ళిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమములో ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఇ పర్చేజ్ పండరీనాధ్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ వినయ్ సాగర్, మరియు ఐటీ



ప్రోగ్రామర్ అశ్వని తదితరులు పాల్గొన్నారు.